# అక్షర వెలుగు

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

బుధ వారం
06 జూలై 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-112
పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


# జాడలేని ఎమ్మెల్యే
# జవాబుదారి మాజీ ఎమ్మెల్యే



- మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
- అనుచరులతో మీటింగ్‌లకే పరిమితమైన ఎమ్మెల్యే
- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడై ముందుకు సాగుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

ఒకరు అధికారం కోసం ప్రాకులాడుతే... మరొకరు ప్రజల కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారు. ఎన్నికలప్పుడు చేసిన వాగ్దానాలు, బూడు బుటాని మాటలు, గారడి చేష్టలతో హామీలు కురుపించి ప్రజలను మబ్బిపెట్టి ఓట్లు దండుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై ప్రజలు గుర్రుగా ఉన్నారు. ఎన్నికల సమయంలో ఊరురా తిరిగి ప్రచారం చేసిన రాజగోపాల్‌రెడ్డి ఇప్పుడు ప్రజల యోగక్షేమాలు తెలుసుకునేందుకు ఎందుకు పర్యటించడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో లేకుండా, కార్లల్లో శికారులు చేస్తూ అప్పుడప్పుడు అక్కడక్కడ తమ అనుచరులతో మీటింగ్‌లకే పరిమితం అయ్యి, టీఆర్ఎస్ ప్రభుత్వంపై అసంబద్ధమైన విమర్శలు చేస్తూ.. తన ఉనిఖిని చాటుకుంటున్నాడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. ఇలాంటి నాయకుడు మాకు అవసరామా!?అని మునుగోడు నియోజకవర్గ ప్రజలు ముక్కిరుపుగా ఉన్నారు.

**వచ్చే ఎన్నికలలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు డౌటే !**

కాంగ్రెస్ పార్టీలోనే ఉంటాడా.. మరో పార్టీలోకి వెలుతాడా...అని తెలియక మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అయోమయంలో పడింది. ఇలాంటి పరిస్థితులలో ప్రజలలో సహితం విశ్వాసాన్ని కోల్పోతున్న రాజగోపాల్‌రెడ్డి వచ్చే ఎన్నికలలో గెలుపు వరించడం కష్టం అని విశ్లేషకులు భావిస్తున్నారు.

**మునుగోడు, జూలై 6(అక్షర వెలుగు):** ఇటీవల మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలపై విమర్శలు సందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిపై మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు కూడా రాకుండా గైర్హాజరు అవ్వడం, అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు అంటూ అధికారులపై నిందలు వేయడం చూస్తే తన విపరీత బుద్ధి తారాస్థాయికి చేరినట్లు భావిస్తున్నారు ప్రజలు.

- ఎన్నికలలో మాయమాటలు చెప్పి గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసిన రాజగోపాల్‌రెడ్డి, ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయారు. ఇటీవల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దురదుష్ట వశాత్తు మా ప్రభుత్వం రాకపోవడం వల్ల హామీలు నెరవేచ్చలేకపోతున్నానని బాహాటంగానే చెప్పుకొచ్చారు. నాడు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే హామీలు నెరవేస్తానని చెప్పలేదు ఎందుకు!. ఎన్నికల సమయంలో హామీ ప్రతులను పంచి మునుగోడు నియోజక వర్గ ప్రజలను మోసం చేసి ఓట్లు దన్నుకున్నారని, ఇలా మోసం చేసే వారికి మరో మారు అవకాశం ఇవ్వరని ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

> మునుగోడు నియోజకవర్గ ఉద్యమ రధసారథి .. నాటి నుంచి నేటి వరకు ప్రజలతో మమేకమై ప్రజల మనస్సును చురగొంటున్నారు. మొక్కవోని దిక్షతో, ప్రజల మధ్యన ప్రజలకోసం ప్రజాశ్రేయస్సును కోరుతున్నారు..
>
> మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- గుడులు గోపురాలు, పెండ్లీలు పేరంటాలకు పరిమితమై... ప్రజలకు దూరంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఎన్నికలలో గెలిచిన నుంటి నేటి వరకు ఏ రోజు కూడా ప్రజా సమస్యల కోసం ప్రజల చెంతకు వచ్చిన దాఖలాలు లేకపోవడం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి రాజకీయంగా నష్టం కలిగించే అంశం. మునుగోడు నియోజక వర్గంలో అడుగు పెట్టినాడంటే ఏ గుడికో, పెండ్లీకో వస్తాడు అని, లేకుంటే హైదరాబాద్‌కే పరిమితమౌతాడనే విమర్శలు లేకపోలేదు. ఇలా చేయడం వల్ల రోజు రోజుకు ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోతూ.. తన ఉనిఖికి ప్రమాదం వాటిల్లేలా తన స్వయం కృత అపరాదాన్ని మూట కట్టుకుంటున్నాడు. సెంటిమెంట్ రాజకీయాలతో పబ్బం గడుపుతున్నాడని విమర్శలు వినిపిస్తున్నాయి.

- ఓడి గెలుస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

ఎప్పటిలాగే మునుగోడు నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా.. నేనున్నానంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తోడ్పడుతూ, నిరుద్యోగుల కోసం స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేసి తన వంతు సహకారాన్ని అందిస్తున్నాడు. ప్రజలకు అండగా నిలుస్తూ చేదోడు వాదోడుగా ఉంటున్నాడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి.

- సామాన్యులకు అందని ఎమ్మెల్యే, అందరికి అందుబాటులో మాజీ ఎమ్మెల్యే

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనుచరులకు మాత్రమే అందుబాటులో ఉంటాడని చెబుతారు. కూసుకుంట్ల మాత్రం అన్ని పార్టీలకు అందుబాటులో ఉంటూ ఎవ్వరికి ఏ సమస్య ఉన్నా అక్కున చేర్చుకోవడం కూసుకుంట్ల ప్రభాకరెడ్డి నైజం.

## కాకతీయ వైభవం చాటుతాం



- ముందు తరాలకు తెలియచేస్తాం
- కాకతీయ వైభవ సప్తాహం బ్రోచర్ విడుదల

**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** ఈ నెల 7 నుంచి 13వ తేదీ వరకు వరంగల్ వేదికగా నిర్వహించే కాకతీయ వైభవ సప్తాహంను పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాకతీయ వైభవ సప్తాహం కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ప్రభుత్వ చీఫ్ విప్

2

## కొలనుపాక రిటైర్డ్ టీచర్ సింహాచారి దంపతుల మృతి

- మూడ్రోజుల వ్యవధిలో దంపతుల మృతి
- భార్య మరణం తట్టుకోలేక మృతి చెందిన భర్త



**యాదాద్రి, జూలై 5 (అక్షర వెలుగు):** యాదాద్రి జిల్లా కొలనుపాకకు చెందిన రిటైర్డ్ టీచర్ శ్రీభాష్యం సింహాచారి దంపతులు మూడురోజుల వ్యవధిలో హైదరాబాద్‌లో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోనే నివాసముంటున్న వీరు మూడు రోజుల వ్యవధిలో మరణించారు. ముందుగా ఈ నెల 1న భార్య శ్రీభాష్యం విజయ మృతి చెదారు. భార్య మృతిని తట్టుకోలేకపోయిన సింహాచారి 4వతేదీ మరణించారు. ఇద్దూ ఏకకాలంలో మారణించడంతో కుటుం సభ్యులు తల్లడిల్లి పోయారు. గ్రామంలో ఈ వార్త తెలుసుకుని తీవ్ర విచారం

2

## తెలంగాణలో బెంగాల్ తరహా రాజకీయాలు

- విపక్షాలను దెబ్బతీసే కుట్రలో ప్రశాంత్ కిశోర్
- ప్రశాంత్ కిషోర్, బీజేపీ ప్లాన్‌లో భాగంగానే కేసీఆర్ నాటకాలు
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్‌లో రేవంత్, భట్టిల భేటీ
- రాష్ట్ర రాజకీయాలపై కాంగ్రెస్ నేతల చర్చ



**న్యూఢిల్లీ, జూలై 5 (అక్షర వెలుగు):** ప్రశాంత్ కిషోర్, బీజేపీ ప్లాన్‌లో భాగంగానే సీఎం కేసీఆర్ నాటకాలు ఆడుతున్నాడని రేవంత్ విమర్శించారు. పశ్చిమబెంగాల్ తరహాలో ప్రశాంత్ కిషోర్ రాష్ట్రాన్ని తయారు చేయాలని చూస్తున్నాడన్నారు. పశ్చిమ బెంగాల్‌లో విపక్షాలన్నీ తుడుచుకో పెట్టుకోవడానికి ప్రశాంత్ కిషోరే కారణమన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని ప్రశాంత్ కిషోర్ యత్నిస్తున్నారని అన్నారు. ఇదిలావుంటే పార్టీ అంతర్గత విషయాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. జులై 7 నాటికి పీసీసీ అధ్యక్షుని బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి అవుతుందని.. ఈ కాలంలో తాను చేపట్టిన కార్యక్రమాలను కేసీ వేణుగోపాల్‌కి వివరించానని వెల్లడించారు. రాబోయే కాలంలో పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయి. చేరికలపై

2

## కొత్త ఓటర్లపై బిజెపి గురి

మూడునెలల పాటు ప్రవాస్ యోజన కార్యక్రమం

పదాధికారులతో చర్చించిన బండి సంజయ్



**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** కొత్త ఓటర్లపై బిజెపిగురిపెట్టింది. వారు బిజెపికి ఓటేసేలా కార్యాచరణ చేస్తున్నది. ఈ మేరకు పదాధికారుల సమావేశంలో బండిసంజయ్ చర్చించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్లెక్సీల ప్రకటనలతో బీజేపీ సభను ఆపలేకపోయాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. కార్యకర్తలు, అభిమానులు, జనం స్వచ్ఛంధంగా మోడీ బహిరంగ సభకు తరలి వచ్చారని అన్నారు. మంగళవారం బండి సంజయ్ అధ్యక్షతన బీజేపీ పదాధికారుల సమావేశం జరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. సీఎం కేసీఆర్

2

## మరోమారు టీచర్ల ఆందోళన

- జివో 317తో టీచర్లకు నష్టం అంటూ నిరసన
- విద్యాశాఖ కమిషనరేట్ ముట్టడికి యత్నం

**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** టీచర్ల సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల నేతలు మరోసారి ఆందోళన బాట పట్టారు. హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి యత్నించారు. తక్షణమే బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వారిని పోలీసులు అడ్డుకోగా.. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి.. స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నేతలు, ఉపాధ్యాయులు.. కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా 317 జీవో కారణంగా టీచర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపించారు. ఏళ్లు గడిచినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించేందుకు గతంలోనూ హామీ ఇచ్చినా.. కనీసం చర్చించడం లేదన్నారు. కేవలం ప్రభుత్వానికి మద్దుతు ఇచ్చేవారితో చర్చించి.. వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో 317 కారణంగా

2

## మరోమారు రాష్ట్ర పర్యటనకు రాహుల్

సెప్టెంబర్ 17న సిరిసిల్లకు వచ్చేలా ప్లాన్



**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** సెప్టెంబర్‌లో మరోసారి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ రానున్నారు. మంత్రి కేటీఆర్ నియోజకర్గమైన సిరిసిల్లకు సెప్టెంబర్ 17న ఆయన రానున్నారు. అక్కడి నుంచే విద్యార్థి యువజన డిక్లరేషన్‌ను విడుదల చేయనున్నారు. మరోవైపు టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టాక ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పుంజుకుంటున్నాయి. ఇక ముందు కూడా తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ చేరికలకు రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి చేరేందుకు పలువురు ముఖ్య నేతలు సముఖత వ్యక్తం చేస్తున్నారు. భారీ జాబితాకు నాయకత్వం రూపు కల్పన చేసింది. జాబితాలో వివిధ పార్టీలకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సహా పలువురు కీలక నేతలు ఉన్నారు. విడతల వారీగా చేరికలు ఉండేలా నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. సెప్టెంబర్ 17న తెలంగాణకు రాహుల్ రానున్న నేపథ్యంలో ఆయన సమక్షంలో పెద్ద ఎత్తున చేరికలుంటాయని సమాచారం.

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన బంద్

**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్ కొనసాగుతోంది. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడి నియంత్రించడంతోపాటు ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో అన్ని స్కూళ్ల వద్ద ఏబీవీపీ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ డీఈవో ఆఫీసును ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు ముట్టడించాయి. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడి నియంత్రించడంతోపాటు ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన వసతులు కల్పించాలని

2



## జలకళ సంతరించుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ బ్యారేజి 24 గేట్లు ఎత్తి నీటి విడుదల
- రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు



**జయశంకర్‌భూపాలపల్లి, జూలై 5 (అక్షర వెలుగు):** జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మేడిగడ్డ బ్యారేజి 24 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు.. పరవళ్లు తొక్కుతున్నాయి.

2

## సంపాదకీయం

# జగన్ అలా.. కెసిఆర్ ఇలా

ఇద్దరు సిఎంల పనితీరు భిన్నంగా ఉంది. ఎపిలో జగన్ ప్రధానికి దగ్గరగా ఉండడానికి ఇష్టపడుతున్నారు. తనకు కావాల్సినపనులను ప్రధానితో కలసి ఒప్పించి చేయించుకుంటున్నారనే అనుకోవాలి. తాజాగా మరోమారు ప్రత్యేకహోదాను ప్రస్తావించారు. విపక్షాల నుంచి ఎదురవుతున్న ఒత్తిడి నుంచి తప్పించు కోవడానికి ఓ వినతిపత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అయినా మోడీ ఎపికి కూడా పెద్దగా ఒరగ బెట్టిందఏమీ లేదు. తెలంగాణకు అంతకన్నా చేసిందేమీ కూడా లేదు. అయితే తెలంగాణలో అలా జరగడం లేదు. బెదిరింపు రాజకీయాలకు కెసిఆర్ తెగించారు. మోడీని సిఎం కెసిఆర్ మాత్రం ఎంతగా దూరం పెడదామా అని ఆలోచిస్తున్నారు. ఆదివారం హైదరాబాద్ పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ ఎపికి వెళ్లారు. అక్కడ ఘనంగా స్వాగతం లభించింది. ప్రధానమంత్రి గత ఆరు నెలల వ్యవధిలో మూడు సార్లు తెలంగాణకు వచ్చారు. వచ్చిన ప్రతిసారి ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు సీఎం కేసీఆర్ వెళ్లకుండా, రాష్ట్ర మంత్రిని పంపడం రాజకీయవర్గాల్లో చర్చకు దారితీసింది. మోడీ మొదటిసారి వచ్చిన ప్పుడు ఢిల్లీ పర్యటనలో ఉండగా.... రెండోసారి కర్ణాటకకు వెళ్లి మాజీ పీఎం దేవెగౌడ, మాజీ సీఎం కుమారస్వామితో భేటీ అయ్యారు. ఆ రెండుసార్లు రాష్ట్రంలో అందుబాటులో లేనని సందేశాన్ని పంపిన కేసీఆర్.. మూడోసారి బాహాటంగా మోడీపై వ్యతిరేకతను వెళ్లగక్కారు. జులై 2న మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయంలో దిగిన ప్రధాని మోడీని స్వాగతించడానికి గులాబీ బాస్ వెళ్లలేదు. మోడీ హైదరాబాద్ చేరుకోవడానికి కాసేపు ముందు విమానం దిగిన విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు కేసీఆర్ స్వయంగా ఘనస్వాగతం పలికారు. పార్టీ శ్రేణులతో హైదరాబాద్‌లో భారీ ర్యాలీలు తీయించారు. హైదరాబాద్ పర్యటన అనంతరం ప్రధాని మోడీ సోమవారం ఏపీకి వెళ్లారు. గన్నవరం విమానాశ్రయంలో దిగిన ప్రధానికి సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ ఘన స్వాగతం పలికారు. ఆయనతో కలిసి భీమవరంలో జరిగిన 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోడీని ఎంత తిడితే అంత మైలేజీ పెరుగు తుందనుకున్న భావనలో టీఆర్ఎస్ ఉన్నట్లు కనిపిస్తోంది. అందుకే కెసిఆర్ విమర్శలు మొదలు పెట్టగానే కెటిఆర్,మంత్రులు విమర్శలు చేస్తున్నారు. గురివింద చందంగా తమ నలుపును మరచిపోయి తామంతా తెలంగాణకు బ్రహ్మాండంగా చేస్తున్నామన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి విజయ సంకల్ప సభకు వారం ముందు నుంచే టీఆర్ఎస్ బీజేపీని రెచ్చగొట్టేలా వ్యవహరిస్తూ వస్తోంది. కెటిఆర్ ట్విట్టర్ వేదికగా నిత్యం దండకం సాగిస్తున్నారు. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతుపై అప్పటి వరకు మౌనం వహించిన టీఆర్ఎస్ అకస్మాత్తుగా గొంతు విప్పింది. సభకు సరిగ్గా వారం రోజుల ముందు జూన్ 26న యశ్వంత్ సిన్హాకు మద్దతు ఇస్తున్నట్లు గులాబీ దళం ప్రకటించింది. యశ్వంత్ సిన్హా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు.. రాత్రికి రాత్రే మంత్రి కేటీఆర్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. జూన్ 27న జరిగిన యశ్వంత్ సిన్హా నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌లతో చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. ఇక 'విజయ సంకల్ప సభ' కోసం ప్రధాని మోడీ హైదరాబాద్‌కు వచ్చే రోజే జులై 2న .. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా రంగంలోకి దింపారు. ప్రధాని నరేంద్రమోడీ మోడీకి స్వాగతం పలికేందుకు రాష్ట్ర మంత్రిని పంపిన సీఎం కేసీఆర్.. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు స్వయంగా వెళ్లి ఘనంగా స్వాగతం పలికారు. అంతేకాదు.. హైదరాబాద్ లో టీఆర్ఎస్ శ్రేణులతో భారీ ర్యాలీలు తీయించారు. రాష్ట్రపతి ఎన్నికలకు రాజకీయరంగు పులిమేలా వ్యవహరించారు. అంతేగాకుండా జులై 2న ఏర్పాటుచేసిన యశ్వంత్ సిన్హా పరిచయ కార్యక్రమం లో.. ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా మహారాష్ట్ర తరహాలో కూల్చేస్తారట.. అదే జరిగితే మాకు ఫ్రీ టైమ్ దొరుకుతుంది. కేంద్ర సర్కారును కూడా ఢిల్లీ నుంచి దించేస్తాం అని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలు రెండు రోజులు తనపై ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తారని సాక్షాత్తూ కేసీఆరే అన్నారు. మరోవైపు బీజేపీ సభకు ప్రచారం కల్పించకుండా హైదరాబాద్ అంతటా టీఆర్ఎస్ హోర్డింగులతో నింపేశారు. ఈ క్రమంలో కేసీఆర్ వ్యాఖ్యలు, టీఆర్ఎస్ వ్యవహారశైలిని టార్గెట్ చేస్తూ మోడీ ప్రసంగం ఉండొచ్చన్న వాదనలు వినిపించాయి. అయితే ఊహించని విధంగా మోడీ పొలిటికల్ కామెంట్ల జోలికి వెళ్లలేదు. కేవలం తెలంగాణకు చేస్తున్న అభివృద్ధి, నిధుల కేటాయింపులను మాత్రమే ప్రస్తావించారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రం వాటా ఉందని చెప్పకనే చెప్పారు. మోడీ ఇలా మాట్లాడుతారని కేసీఆర్ కూడా ఊహించి ఉండకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మోడీ ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ కేసీఆర్ ఊసెత్తకుండా ప్రసంగం ముగించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపైనే మోడీ తన ప్రసంగంలో ఫోకస్ చేశారు. పేదలు, రైతులు అణగారిన వర్గాల అభ్యున్నతిని చేస్తున్న కృషిని, కరోనా కాలంలో చేపట్టిన సహాయక చర్యల్ని వివరించారు. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రాష్ట్రంలో మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు తదితర అంశాలను మాత్రమే మోడీ హైలైట్ చేశారు. దేశంలో బీజేపీ పాలిత రాష్టాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుం టున్నారనే అంశం ఒక్కటే మోడీ స్పీచ్‌లో రాజకీయంగా ఉందని అనిపించారు. కేసీఆర్, టీఆర్ఎస్ టార్గెట్‌గా మోడీ ప్రసంగం సాగుతుందని కేసీఆర్ సహా అందరూ భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనలో ఇప్పుడు టిఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. మోడీని ఏకిపారేద్దామని సిద్దంగా ఉన్న వీరికి అసలు దొరక్కుండా పోయారన్న భావన ఉంది. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. బిజెపి వ్యూహంలో కూడా ఇది ఓ భాగం అయి ఉండవచ్చు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# తెలంగాణలో బెంగాల్ తరహా రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి) అనూహ్యంగా ముందుకు వెళ్తున్నాం. ఆ జిల్లాలో ఉన్న పరిస్థితులను బట్టి పార్టీలో చేర్చుకుంటున్నాం. పార్టీలో చేరే వారి గురించి ముందే మీడియాకు తెలియడం వల్ల అధికార పార్టీ వారిపైన కేసులు పెట్టి అరెస్టులు చేస్తోందన్నారు. అందువల్లనే పార్టీలో చేరే వారిని ముందుగా మీడియాకు తెలియనివ్వట్లేదు. హైదరాబాద్‌లో మీటింగ్‌కు విష్ణువర్ధన్ రెడ్డి నన్ను కూడా ఆహ్వానించారు. మీడియా కావాలని తప్పుడు ప్రచారం చేస్తోంది. రాబోయే కాలంలో హైదరాబాదులో జిల్లా కార్యకర్తలను కలుపుకొని విష్ణువర్ధన్ రెడ్డి సభ పెడతానన్నారు. దానికి టీపీసీసీ అధ్యక్షుడిగా అన్ని అనుమతులూ ఇచ్చాను. రాష్ట్రపతి అభ్యర్థి ఖరారు సందర్భంగా విపక్షాల మీటింగ్‌కి కేసీఆర్ ఎందుకు డుమ్మా కొట్టారో చెప్పాలన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీజేపీ సహాయం చేస్తోందని ఆరోపించారు. వారు చేస్తున్న చర్యలన్నిటికీ విరుద్ధంగా మా కార్యచరణ ఉంటుంది. పెరేడ్ గ్రౌండ్‌లో మొదట టీఆర్ఎస్, రెండు బీజేపీ సభ పెట్టాలి దాని తర్వాత మూడవ సభ మేము పెడతాము. మా సభకు ఎంతమంది వస్తారో చూడాలని రేవంత్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తమ పార్టీ అంతర్గత విషయాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించామని సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించామని అంతా సద్దుమణిగిందన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయన్నారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల ద్వారా టీఆర్ఎస్ పార్టీతో ఆ పార్టీ దోస్తీ బయటపడిందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోలేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విభజన చట్టంలోని హామీలను నెరవేరుస్తారని ఆశించామన్నారు. అయితే తెలంగాణ కాంగ్రెస్‌లో అసమ్మతి వాదం ఇంకా చల్లారలేదు. రాహుల్ హెచ్చరించినా చాపకింద నీరులా విస్తరిస్తూనే ఉంది. నివురుగప్పిన నిప్పులా రగులుతూనే ఉంది. ఒకరు కాకపోతే మరొకరు నూతన నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూనే ఉన్నారు. ఒకసారి అంతా బాగుంది అనుకునేలోపే మరోసారి మొదటికొచ్చినట్లు పరిస్థితి ఉంటోంది. దీంతో ద్వితీయ శ్రేణి నేతలు కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి వ్యవహారం మరోసారి కాంగ్రెస్ లో చిచ్చు రాజేసింది. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ నియామకాన్ని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న జగ్గారెడ్డికి రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా రూపంలో మరో ఆయుధం దొరికినట్లు అయింది. యశ్వంత్ సిన్హాకు టీఆర్ఎస్ పార్టీ ఘన స్వాగతం పలికింది. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి జలవిహార్ వరకు భారీ వాహన ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ కార్యక్రమాన్ని హైజాక్ చేసింది. దీంతో టీ కాంగ్రెస్ ఆ కార్యక్రమానికి దూరంగా ఉండిపోయింది. ఇక్కడ టీఆర్ఎస్–కాంగ్రెస్ పరస్పరం బద్ధశత్రువులు కాబట్టి యశ్వంత్ సిన్హాను ఎవరూ కలవొద్దని రేవంత్ ఆదేశించారు. జగ్గారెడ్డి రాజీనామా చేస్తారనే భావించారు. కానీ ఆయన అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నారు. తాను మాట్లాడిన మాటలు పార్టీ బాగుకోసమేనని.. ఆ వ్యాఖ్యల్లో వ్యూహం ఉందని.. తాను కాంగ్రెస్ లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కానీ జరిగింది వేరని తెలుస్తోంది. ఆయన వ్యాఖ్యలపై ఇప్పటికే ఒకసారి హెచ్చరించిన అధిష్ఠానం మరోసారి పునరావృతం కావడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేసే యోచన చేసిందని అంటున్నారు. ఈ క్రమంలో కెసి వేణుగోపాల్‌తో చర్చల్లో ఈ విషయం ప్రస్తావనకు వచ్చిందని అంటున్నారు. వీహెచ్ తో పాటు జగ్గారెడ్డికి కూడా షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వాలని భావించిందట. అలాగే పార్టీలోని మిగతా సీనియర్లు కూడా జగ్గారెడ్డిని హెచ్చరించారని సమాచారం. దీంతో పునరాలోచనలో పడ్డ జగ్గారెడ్డి తన వ్యాఖ్యలకు వేరే బాష్యం చెప్పారు. అయితే ఆయన పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారిందని పార్టీ నేతలు గుసగుసలాడు కుంటున్నారు. ఇకపై ఆయన వ్యాఖ్యలను ఎవరూ సీరియస్ గా తీసుకోరని.. పార్టీలో ఉన్నా ఎవరూ పట్టించుకోరని.. బయటికి వెళ్లినా ఇతర పార్టీలు కూడా ఆయనను నమ్మబోవని చర్చించుకుంటున్నారు. ఇది ఆయన స్వయంకృతాపరాధంగానే భావిస్తున్నారు. మొత్తంగా కాంగ్రెస్ అధిష్టానం కూడా గట్టిగానే ఉందని,రేవంత్ తీసుకుంటున్నచర్యలను సమర్థిస్తోందని అర్థం చేసుకోవచ్చు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్లు

## 19వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ

**న్యూఢిల్లీ, జూలై 5 (అక్షర వెలుగు):** ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మంగళవారం నుంచి మొదలు అయ్యింది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యింది. ఈ నెల 19వ తేదీ వరకు నామినేషన్ పత్రాలను స్వీకరించనున్నారు. 20న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహారణకు జులై 22 ఆఖరు తేదీ. ఒకరికి మించిన అభ్యర్థులు పోటీలో ఉంటే ఆగస్టు 6న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదవీ కాలం ఆగస్టు 10వ తేదీతో ముగియనుంది. 16వ భారత ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి గత నెల 29న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. కొత్తగా ఎన్నికైన ఉప రాష్ట్రపతి ఆగస్టు 11న ప్రమాణస్వీకారం చేస్తారు. ఉపరాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజ్ ఎన్నుకోనుంది. 233 మంది రాజ్యసభ సభ్యులతోపాటు 12 మంది నామినేటెడ్ సభ్యులు, 543 మంది లోక్ సభ ఎంపీలతో కలుపుకుని మొత్తం 788 మంది ఓటు హక్కు వినియోగించుకుంటారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్య వారసుడుగా ఎవరు ఎన్నిక కాబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు ఒక్క మహిళా కూడా ఉపరాష్ట్రపతిగా లేనందున ఈసారి ఆ అవకాశం మహిళకు దక్కనుందా అన్న అంశంపై జోరుగా చర్చ నడుస్తోంది. అయితే మహిళకు రాష్ట్రపతి దపవి కట్టబెట్టనున్నందున అలాంటి అవకాశం ఉండకపోవచ్చన్న వాదనకూడా ఉంది. ఎన్‌డిఏ అభ్యర్థి ఎవరన్నది సస్పెన్స్‌గా ఉంది. లేకుంటే వెకయ్యనే మళ్లీ కొనసాగిస్తారా అన్నది చూడాలి.

# స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక సమస్య

## అత్యవసరంగా కరాచీలో ల్యాండ్

**న్యూఢిల్లీ, జూలై 5 (అక్షర వెలుగు):** ఢిల్లీ నుంచి దుబాయ్ వెళ్తున్న స్పైస్‌జెట్ విమానాన్ని సాంకేతిక సమస్యతో కరాచీ విమానాశ్రయంలో దించారు. ఇండికేటర్ లైట్‌లో సమస్యలు తలెత్తడంతో ఆ విమానాన్ని కరాచీకి దారి మళ్లించారు. ప్రయాణికులు అందరూ సురక్షితంగా ఉన్నట్లు స్పైస్‌జెట్ ప్రతినిధి తెలిపారు. ఎటువంటి ఎమర్జెన్సీ ప్రకటించలేదని ఆ సంస్థ తెలిపింది. ప్రయాణికులను తీసుకువెళ్లేందుకు కరాచీకి మరో విమానాన్ని పంపారు.విమానం రెక్కల భాగంలో ఉన్న ఇంధన ట్యాంక్ నుంచి లీకేజీ జరిగినట్లు అనుమానిస్తున్నారు. అనూహ్య రీతిలో ఫ్యూయల్ ట్యాంక్ ఖాళీ అవుతున్నట్లు గుర్తించామని డీజీసీఏ అధికారులు తెలిపారు. చాలా వేగంగా ఇంధనం తగ్గిన సంకేతాలు కాక్‌పిట్‌లో ఉన్న ఫ్యూయల్ డిస్‌ప్లేలో కనిపించినట్లు వెల్లడించారు. దీని వల్లే విమానాన్ని కరాచీలో ముందు జాగ్రత్తగా ల్యాండ్ చేసినట్లు తెలిపారు. విమానంలో 150 మంది ప్రయాణికులు ఉన్నారు.




# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ



(మొదటి పేజీ తరువాయి) డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తేవాలని అన్నారు. ఇక నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్కూల్స్ బంద్ కొనసాగుతోంది. పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలటూ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చింది ఏబీవీపీ. దీంతో జిల్లా వ్యాప్తంగా స్కూల్స్ బంద్ కొనసాగుతోంది. స్కూల్స్ రీ ఓపెన్ అయ్యి 20 రోజులవుతున్నా పుస్తకాలు పంపిణీ చేయలేదంటూ ౹÷ర్ అయ్యారు ం÷ఖ నేతలు. స్కూల్స్‌లో కనీస సదుపాయాలు కూడా లేవన్నారు. వెంటనే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ లో ఫీజులను నియంత్రించాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా స్కూల్ బంద్ కొనసాగింది. పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించా లంటూ ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చింది. దీంతో ఇవాళ స్కూల్స్ మూతపడ్డాయి. ప్రైవేటు స్కూల్స్ లో ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారని ౹÷ర్ అయ్యారు ఏబీవీపీ కార్యకర్తలు. ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే బుక్స్ పంపిణీ చేయాల న్నారు. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. స్కూళ్లలో ఉన్న సమస్యలు పరిష్కరించా లంటూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చింది ఏబీవీపీ. దీంతో జగిత్యాల జిల్లాలో బంద్ కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇవాళ స్కూల్స్ మూతపడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బుక్స్, యూనిఫాంలు ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. ప్రైవేటు స్కూల్స్ లో ఫీజుల దోపిడిని అరికట్టాలని ఏబీవీపీ నేతలు అన్నారు.

# జలకళ సంతరించుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి) కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి బ్యారేజీలకు వరద తాకిడి పెరిగింది. మేడిగడ్డ బ్యారేజీలో 24 గేట్లు ఎత్తి... నీటిని భారీగా దిగువకు పంపిస్తున్నారు.మేడిగడ్డ బ్యారేజీకి 60వేల530 క్యూసెక్కుల ప్రవాహం రాగా... 24 గేట్లు తెరిచి 62వేల 940 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డలో 9.8 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు... పరవళ్లు తొక్కుతున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తు న్నాయి. పలు జిల్లాల్లో రహదారులపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలోనే నేడూ, రేపూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్‌పై సోమవారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడి.. నైరుతి దిశకు తిరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళ, బుధవారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 13.2 సెంటీమీటర్లు, పాతరాజంపేట(కామారెడ్డి)లో 12.8, పొచ్చెర (ఆదిలాబాద్)లో 10.4. నెన్నెల(మంచిర్యాల)లో 9.7, సోనాల(ఆదిలాబాద్)లో 9.4, జైనూర్(ఆసిఫాబాద్)లో 9.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంతో పాటు సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు అధికంగా కురిశాయి. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 686 అడుగులకు చేరింది.

# కొత్త ఓటర్లపై బిజెపి గురి



(మొదటి పేజీ తరువాయి) చీప్ ట్రిక్స్‌ను ప్రజలు గమనించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు అర్వింద్, రఘునందన్‌రావు, గరికపాటి, వివేక్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పదాధికారులకు బండి సంజయ్ వివరించారు. పదాధికారుల సమావేశానికి బండి సంజయ్ తో పాటు బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జీలు హాజరయ్యారు. పార్టీ బలోపేతం కోసం సెవెన్ పాయింట్స్ ఫార్ములా అమలు చేయాలని నిర్ణయించారు. మొదటిసారి ఓటు వేసేవారిని బీజేపీ వైపు మళ్లించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. మూడు నెలల పాటు పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం చేపడుతామన్నారు బీజేపీ నేతలు. ఇందులో భాగంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్రమంత్రులు, జాతీయ నేతలు 48గంటల పాటు పర్యటించనున్నారు. మూడు నెలల పాటు ఈ పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం చేపడుతామన్నారు. పార్లమెంట్ ప్రభారి, పార్లమెంట్ కన్వీనర్, పార్లమెంట్ ఫుల్ టైం కార్యకర్తలతో త్రిసభ్య కమిటీ వేయాలని నిర్ణయించారు. అదేవిధంగా.. అసెంబ్లీల పరిధిలో అసెంబ్లీ ప్రభారి, అసెంబ్లీ కన్వీనర్, అసెంబ్లీ ఫుల్ టైం కార్యకర్తలతో మరో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కేందప్రభుత్వ పథకాలు, జాతీయ, రాష్ట్ర పార్టీ కార్యక్రమాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కమిటీకి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ద్రౌపతి ముర్ము రాష్ట్రపతిగా ఎన్నికైన వెంటనే గిరిజన తాండాలు, గ్రామాల్లో ఆమె చిత్ర పటాలతో ర్యాలీలు నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# కాకతీయ వైభవం చాటుతాం



దాస్యం వినయ్ భాస్కర్, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్

(మొదటి పేజీ తరువాయి) మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ పునర్ నిర్మాణంలో సాంస్కృతిక పునరుజ్జీవనం అనే అంశం ప్రధానమైనదని తెలిపారు. ఇదే నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కాకతీయ పాలనా విధానం ప్రేరణతో ఆనాటి కాకతీయుల గొలుసు కట్టు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని తెలిపారు. కాకతీయులు ప్రజల కోసం ఎన్నో గొప్ప గొప్ప పనులు చేపట్టారని, వాటిని పరిరక్షించుకోవడం మన బాధ్యతని అన్నారు. కాకతీయ పాలనా వైభవం, చారిత్రిక విశిష్టత తెలిపేలా కాకతీయ వైభవ సప్తాహంను అత్యంత ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. కాకతీయ వేడుకలకు అవసరమైన ఆర్థిక వనరులను ప్రభుత్వం సమాకురుస్తుందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పర్యాటక , సాంస్కృతిక శాఖ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి అవసరమైన పనులు ఆయా శాఖల పరిధిలో చేపడతామన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ భాగస్వామి చేస్తూ కార్యక్రమాలను రూపొందించాలని అన్నారు. వరంగల్ నగరం లోని ప్రధాన కూడళ్లను మొత్తం విద్యుత్ దీపాలంకరణ చేయాలనీ, నిపుణుల చేత కాకతీయ గొలుసు కట్టు చెరువుల నిర్మాణంపై ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేయాలని కేటీఆర్ సూచించారు. వందేళ్లకు ఒకసారి ఇలాంటి సందర్భం వస్తుందని కాబట్టి కాకతీయ చరిత్రను భావితరాలకు అందించేలా భారీ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కళాకారులను, కవులను కూడా భాగస్వామ్యం చేయాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రముఖ కవులు కళాకారులను ఈ సందర్భంగా సన్మానించే విధంగా కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కాకతీయ వైభవ సప్తాహం సందర్భంగా ప్రత్యేక పోస్టల్ స్టాంపు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకలకు విస్తృత ప్రచారం కల్పించేలా వరంగల్ నగరం అంతటా హోర్డింగ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిజిటల్ మీడియాను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని అన్నారు. కాకతీయ శిల్పకళా వైభవాన్ని తెలిపేలా కాఫీ టేబుల్ పుస్తకాన్ని రూపొందించాలని అధికారులను

# మరోమారు టీచర్ల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి) టీచర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏళ్లు గడిచినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలు పరిష్కరించేందుకు గతంలోనూ హామీ ఇచ్చారు. అయినా కనీసం చర్చించడం లేదు. ఇప్పటికైనా బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయులు అన్నారు.

# కొలనుపాక రిటైర్డ్ టీచర్ సింహాచారి దంపతుల మృతి



(మొదటి పేజీ తరువాయి) వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సింహాచారి అంత్యక్రియలకు కొలనుపాకకు చెందిన ఆయన శిష్యులు అనేకులు హాజరై నివాళి అర్పించారు. తమకు ఉన్నత విలువలు నేర్పిన గురువు మరణించడం, అంతకు ముందే మూడ్రోజుల క్రితం భార్య చనిపోవడం తమను బాధించిందని పేర్కొన్నారు. వీరి మృతికి స్థానిక ఎమ్మెల్యే గొంగడి సునీతా మహేందర్ రెడ్డి, మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు సహా పలువురు సంతాపం తెలిపారు. ఇదిలావుంటే సింహాచారి భార్య శ్రీమతి విజయ దివంగత మంత్రి హయగ్రీవాచారికి స్వయానా చెల్లెలు కాగా, ఈ దంపతులు మాజీకేంద్ర మంత్రి ఎస్ వేణుగోపాలాచారికి అత్తమామలుకావడం విశేషం. దీంతో పలువురు నేతలు వేణుగోపాలాచారి దంపతులను పరామర్శించారు.

# కెసిఆర్‌పై మనోహర్ చిమ్మని పుస్తకం

## ప్రగతిభవన్‌లో ఆవిష్కరించిన కెటిఆర్

**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** మనోహర్ చిమ్మని రచించిన 'కేసీఆర్ ది ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' పుస్తకాన్ని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మంగళవారం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత 60 ఏండ్లుగా ఎవరూ సాధించని తెలంగాణను కేసీఆర్ సాధించారు. తెలంగాణ సాధన ఆశయం కోసం ఇక్కడ రాష్ట్రంలో, అక్కడ ఢిల్లీలో ప్రతిఒక్కరిని కలుపుకొనిపోయారని గుర్తు చేశారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ప్రణాళికలు రచించి, తన శక్తియుక్తులన్నీ ధారపోశారని కొనియాడారు. చివరికి ఆమరణ నిరాహారదీక్ష కూడా చేశారు. అందరూ రాదు రాదు అన్న తెలంగాణను తెచ్చి చూపించారు. తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రపంచంలోనే అతిపెద్దదైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను రికార్డ్ టైంలో నిర్మించారు. దేశంలోనే అన్ని రంగాల్లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపారని తెలిపారు. ఇంత చేస్తున్నా కేసీఆర్‌ను కొందరు దూషిస్తున్నారు. అనరాని మాటలంటున్నారు. ఇలాంటి సమయంలో మనోహర్ చిమ్మని లాంటి రచయిత శ్రమించి కేసీఆర్ మీద ఒక మంచి పుస్తకం తీసుకురావడం నిజంగా హర్షణీయం. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పుస్తకాన్ని నేను తప్పకుండా చదువుతాను. నా అభిప్రాయాన్ని, రివ్యూను ట్వీట్ చేస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ రంజిత్‌రెడ్డితో పాటు స్వర్ణసుధ పబ్లికేషన్స్ అధినేత పరమేశ్వర్ రెడ్డి బైరి, తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ దిలీప్ కొణతం కూడా పాల్గొన్నారు.

# రద్దుచేసిన పలు రైళ్లు పునరుద్ధరణ


## వెల్లడించిన దక్షిణమధ్యరైల్వే



**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** ఇటీవల పలు కారణాలతో రద్దు చేసిన పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే పునరుద్ధరించింది. ఈ మేరకు రద్దు చేసిన 13 డెమో రైళ్లను పునరుద్ధరిస్తూ టైం టేబుల్ ఖరారు చేసింది. విజయవాడ-గూడూర్, గూడూర్-విజయవాడ, నిజామాబాద్-నాందేడ్, నాందేడ్-నిజామాబాద్, విజయవాడ - తెనాలి, తెనాలి-విజయవాడ రైళ్లను పునరుద్ధరించింది. కర్నూల్ సిటీ-నంద్యాల, నంద్యాల-కర్నూల్ సిటీ, గుంటూరు ? విజయవాడ, విజయవాడ - గుంటూరు, విజయవాడ - ఒంగోలు, ఒంగోలు-విజయవాడ మధ్యలో నడిచే రైళ్లను తిరిగి పునరుద్ధరించింది. దీంతో పాటు వారాంతాల్లో నడిచే నాందేడ్ -పుణె (17630), పుణె - నాందేడ్ (17629) ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిత్యం నడుపనున్నది. నాందేడ్‌లో మధ్యాహ్నం 3.55 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం.5.30 గంటలకు పుణె చేరనున్నది. పుణెలో రాత్రి 9.35 బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.20 గంటలకు నాందేడ్‌కు చేరుతుందని దక్షిణ మధ్య రైల్వే వివరించింది.

# ప్రాంతీయ వార్తలు చదివిన గుడిపూడి శ్రీహరి

## రేడియో జర్నలిస్ట్ భండారు శ్రీనివాసరావు



**హైదరాబాద్, జూలై 5 (అక్షర వెలుగు):** 1975 లో నేను హైదరాబాదు ఆలిండియా రేడియో ప్రాంతీయ వార్తా విభాగంలో అసిస్టెంట్ ఎడిటర్ (రిపోర్టింగ్) గా చేరినప్పుడు, నా ఉద్యోగ బాధ్యత కాకపోయినా వారానికి మూడు రోజులు ఉదయం ఆరుగంటల నలభయ్ అయిదు నిమిషాలకు ప్రసారం అయ్యే ప్రాంతీయవార్తల బులెటిన్ ఎడిటింగ్ బాధ్యతలు చూసేవాడిని. అప్పుడు పరిచయం గుడిపూడి శ్రీహరి. తిరుమలశెట్టి శ్రీరాములు, డి. వెంకట్రామయ్య, జ్యోత్స్నాదేవి రెగ్యులర్ న్యూస్ రీడర్లు. మాడపాటి సత్యవతి గారు అసిస్టెంట్ ఎడిటర్. అప్పుడప్పుడు వార్తలు చదివేవారు. వారి వీక్లీ ఆఫ్స్, సెలవు రోజుల్లో వార్తలు చదవడానికి క్యాజువల్ న్యూస్ రీడర్లుగా పి.ఎస్.ఆర్. ఆంజనేయ శాస్త్రి, సురమౌళి, గుడిపూడి శ్రీహరి గార్లు వచ్చేవారు. అప్పుడప్పుడు అనుకోకుండా వాళ్లకు కూడా గొంతు పట్టేసిన సందర్భాలు వచ్చేవి. అప్పుడు నేనే బులెటిన్ పేపర్లు పట్టుకుని వెళ్లి స్టూడియోలో కూర్చుని వార్తలు చదివేసేవాడిని. (ఈ అనుభవం తర్వాత రోజుల్లో నాకు అక్కరకు వచ్చింది. రేడియో మాస్కోలో వార్తలు చదవడానికి నన్ను ఎంపిక చేసే సమయంలో, వస్తుతః నేను రేడియో విలేకరిని అయినప్పటికీ, అవసరార్థం నెత్తికి ఎత్తుకున్న ఈ అనుభవం పనికివచ్చింది) ఉదయం పూట న్యూస్ రీడర్లు చదివే వార్తలను ఎడిట్ చేసి ఇవ్వడం నా బాధ్యత. ఉద్యోగంలో చేరకముందే, స్కూలురోజులనుంచే వీళ్ళు చదివే వార్తలు నేను రేడియోలో వింటూ ఉండేవాడిని. అలాంటి వాళ్ళతో కలిసి పనిచేసే మహత్తర అవకాశం నాకు రేడియో ఉద్యోగం ఇచ్చింది. శ్రీహరి సంగతి కదా చెప్పుకుంటున్నాం.ఆయన వయసులో నాకంటే పెద్ద. కానీ ఆహార్యంలో నాకంటే కుర్రవాడు. హాలీవుడ్ సినిమా హీరోమల్లే నెత్తిన హ్యాటు. చలవ కళ్ళజోడు, కోటు, బూటుతో మోటార్ సైకిల్ మీద ఆయన రేడియో ప్రాంగణంలో ప్రవేశిస్తూ వుంటే చూడాలి. శ్రీహరి గారి దగ్గర రకరకాల హ్యాట్లు (టోపీలు కాదు,ఇంగ్లీష్, హిందీ సినిమాల్లో హీరోలు పెట్టుకునేవి), పలురకాల నల్ల కళ్ళజోళ్ళు, కొట్టవచ్చేటట్టు కనబడే ముదురు రంగుల బుష్ కోట్లు, వీటన్నితో అసలు వయసు కంటే చాలా చిన్నవాడిగా కనబడేవాడు. అంచేత నేను కూడా చనువు తీసుకుని ఏకవచనంలోనే సంబోధించేవాడిని. ఆయనా అల్లాగే నన్నూ ఏమోయ్ శ్రీనివాసరావ్ అని పిలిచేవాడు. అలా అరమరికలు లేని స్నేహం మా నడుమ వుండేది. ఇప్పుడు అలాంటి చనువువుందని చెప్పలేను. వయసు పెరుగుతున్న కొద్దీ ఇచ్చిపుచ్చుకునే మర్యాదలు, పలకరింపుల్లో తేడాలు రావడం సహజం. ఆహార్యానికి తగ్గట్టే శ్రీహరి వార్తలు చదివే తీరు కూడా విభిన్నంగా వుండేది. బయట కులాసాగా తిరిగినట్టే స్టూడియో లోపల కూడా బేఫికర్ గా వార్తలు చదివేవాడు. వార్తలు చదువుతూ గొంతు సవరించుకోవడం, ఊపిరి పీల్చి వదిలిన ధ్వని ఇవన్నీ మా రేడియో వాళ్లకి నచ్చవు. అదే రిపోర్టులో రాసి ఆయనకు చెప్పమనే వారు. నేను చెబితే ఆయన నవ్వి ఇలా అన్నాడు.'మనం పోటీ ప్రపంచంలో ఉన్నాము. ఇలా అనేవాళ్ళు ఎప్పుడయినా బీబీసీ వార్తలు విన్నారా! వాయిస్ ఆఫ్ అమెరికా వార్తలు విన్నారా! అక్కడ ఇటువంటివి సహజంగా తీసుకుంటారు. నిజానికి అలా చేయడం వల్ల ఈ ప్రోగ్రాము ముందుగా రికార్డు చేసింది కాదు, లైవ్ ప్రోగ్రాం అని శ్రోతలకు తెలుస్తుంది కూడా'ఆయన చెప్పింది నాకు సరిగ్గానే అనిపించింది. కొన్నేళ్ళ క్రితం శ్రీహరికి భార్యావియోగం కలిగింది. ఇద్దరం ఒకే పడవలో ప్రయాణిస్తున్నాం అనుకున్నాను.అయితే ఈ ఉదయం ఓ దుర్వార్త తెలిసింది. శ్రీహరి ఇకలేరు. తన ఎనభయ్ ఎనిమిదో ఏట గత రాత్రి రెండుగంటల సమయంలో తుది శ్వాస విడిచారు.

# గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత

**నల్లగొండ, జూలై 5 (అక్షర వెలుగు):** మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా నల్లగొండ పోలీసులు ముందడుగు వేస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతూ ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. గంజాయి తరలిస్తున్నారే విశ్వసనీయ సమాచారం మేరకుటాస్క్ ఫోర్స్, నకేరేకల్ పోలీసులు సంయుక్తంగా మంగళవారం తెల్లవారుజామున నకిరేకల్ పీఎస్ పరిధిలోని నగేష్ హోటల్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి రవాణా వెలుగు చూసింది. వీరి వాహనంలో నుంచి గంజాయి ప్యాకెట్లు (60) స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# కాంగ్రెస్‌లో అంతా కలిసే పనిచేస్తాం

- రాహుల్ నాయకత్వంలో నే తాము పనిచేస్తున్నాం
- విష్ణు లంచ్ మీటింగ్‌లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్లు
- ఎలాంటి రాజకీయం లేదన్న పిజెఆర్ తనయుడు విష్ణు

హైదరాబాద్, **జూలై 5 (అక్షర వెలుగు):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ నాయకత్వంలో అందరం కలిసి పనిచేద్దామని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ సూచించారు. కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. పార్టీని నమ్మి పని చేసినవారికి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. టికెట్ కోసమే వచ్చి పనిచేసే వారికి టికెట్లు ఉండవన్నారు. కాంగ్రెస్ బలోపేతాన్ని అడ్డుకోవడానికి తెరచాటున కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, టీఆర్ఎస్ కలిసే ఉన్నాయని, ఈ కుట్రను గమనించాలన్నారు. పీజేఆర్ కుమారుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో జరిగిన లంచ్ మీటింగ్‌లో సీనియర్ నేతలతంతా పాల్గొన్నారు. అయితే ఈ మీటింగ్ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలు తెరపైకి వచ్చిన సమయంలో పార్టీ సీనియర్లు విష్ణు ఇంటికి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి లేకుండానే సమావేశం ఏర్పాటు చేయడం రాజకీయవర్గాల్లో చర్చకు దారి తీసింది. అయితే తనకు కూడా ఆహ్వానం ఉందని రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రకటించారు. తాను అందుబాటులో లేకపోవడంతోనే వెళ్లలేక పోయానని అన్నారు. పలువురు సీనియర్లు విష్ణు నివాసంలో ప్రత్యక్షమయ్యారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌తో పాటు మధుయాష్కీ గౌడ్, శ్రీధర్ బాబు, దాసోజు శ్రవణ్, వీహెచ్, మన్ మోహన్ రావు, బెల్లయ్య నాయక్, రోహన్ రెడ్డి, చామల కిరణ్ తదితరులు విందుకు హాజరయ్యారు. ఇదిలా ఉంటే లంచ్ మీటింగ్ ఏర్పాటులో ఎలాంటి వ్యూహం లేదని విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిసారిలాగే ఇప్పుడు కూడా విందు ఏర్పాటు చేశానని అన్నారు. అందుబాటులో ఉన్న కాంగ్రెస్ సీనియర్లందరినీ ఆహ్వానించానని చెప్పారు. అప్పుడప్పుడూ అందరినీ కలుస్తూ ఉంటానని, ఈ మధ్య చాలా గ్యాప్ వచ్చినందుకే తాజాగా సీనియర్ లీడర్లను భోజనానికి పిలిచానని విష్ణు అంటున్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ఢిల్లీలో ఉన్నందున వారిని ఆహ్వానించలేదని చెప్పారు. పార్టీలో తనకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పీజేఆర్ కుమార్తె, విష్ణువర్ధన్ రెడ్డి సోదరి ఈ మధ్యనే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆమె పార్టీలో చేరడంపై విష్ణు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై స్పందించేందుకు నిరాకరించిన ఆయన.. పీజేఆర్ వారసత్వాన్ని తానుగానీ తన సోదరిగానీ భుజాన వేసుకోవడం లేదని కార్యకర్తలే పీజేఆర్ వారసత్వం కాపాడతారని చెప్పడం విశేషం.

# మిషన్ భగీరథ ప్లాంటును సందర్శించి సివిల్ సర్వీస్ అధికారులు

సిద్దిపేట, **జూలై 5 (అక్షర వెలుగు):** నాగాలాండ్ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం మంగళవారం జిల్లాలోని కోమటిబండలో గల మిషన్ భగీరథ ప్లాంటును సందర్శించారు. డా.మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఏడు రోజుల శిక్షణ లో భాగంగా.. ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు హరిప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ప్లాంటును సందర్శించారు. ఈ కార్యక్రమంలో 17 మంది శిక్షణ అధికారులు, కోర్సు డైరెక్టర్ డా. రావులపాటి మాధవి, కోర్సు కో ఆర్డినేటర్ డా. శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, మిషన్ భగీరథ నీటి సరఫరా, నీటి స్వచ్ఛత, అమలు చేయు విధానం, ప్రభుత్వం లక్ష్యం గురించి చీఫ్ ఇంజినీర్ విజయ్ ప్రకాశ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగార్జున రావు, వివరించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ పథకాన్ని బృంద సభ్యులు కొనియాడారు.

# కస్టర్లుగా తెలంగాణ లోక్‌సభ స్థానాలు

- ఒక్కో క్లస్టర్‌కు ఇన్‌ఛార్జులుగా కేంద్రమంత్రులు
- హైదరాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య
- ప్రజల్లోకి జాతీయకార్యవర్గ సమావేశాల నిర్ణయాలు

హైదరాబాద్, **జూలై 5 (అక్షర వెలుగు):** తెలంగాణలోని లోక్‌సభ స్థానాలను బీజేపీ క్లస్టర్లుగా విభజించింది. 3, 4 లోక్‌సభ నియోజకవర్గాలు కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసింది. క్లస్టర్ ఇంచార్జులుగా కేంద్రమంత్రులకు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, వరంగల్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి ఇంద్రజిత్ సింగ్, ఆదిలాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి పురుషోత్తమ్, జహీరాబాద్ క్లస్టర్ ఇంచార్జ్‌గా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, మహబూబ్‌నగర్ క్లస్టర్ ఇంచార్జ్‌గా మహేంద్రనాథ్ పాండేలకు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభ సక్సెస్ తో జోష్ మీదున్న బీజేపీ పార్టీ తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. పార్టీని బలోపేతం చేయడం కోసం జాతీయ కార్యవర్గ సమావేశాల్లో చర్చించిన కీలక నిర్ణయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఇందుకోసం 7 పాయింట్స్ ఫార్ములాను రూపొందించింది. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పదాధికారులకు బండి సంజయ్ వివరించారు. పదాధికారుల సమావేశానికి బండి సంజయ్ తో పాటు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రఘునందన్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జీలు హాజరయ్యారు. పార్టీ బలోపేతం కోసం సెవెన్ పాయింట్స్ ఫార్ములా అమలు చేయాలని నిర్ణయించారు. మొదటి సారి ఓటు వేసేవారిని బీజేపీ వైపు మళ్లించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. మూడు నెలలపాటు పార్లమెంట్ ప్రవాస్‌యోజన కార్యక్రమం చేపడుతామని బీజేపీ నేతలు అన్నారు. ఇందులో భాగంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్రమంత్రులు, జాతీయ నేతలు 48గంటల పాటు పర్యటించనున్నారు. పార్లమెంట్ ప్రభారి, పార్లమెంట్ కన్వీనర్, పార్లమెంట్ ఫుల్ టైం కార్యకర్తలతో త్రిసభ్య కమిటీ వేయాలని నిర్ణయించారు. అదేవిధంగా.. అసెంబ్లీల పరిధిలో అసెంబ్లీ ప్రభారి, అసెంబ్లీ కన్వీనర్, అసెంబ్లీ ఫుల్ టైం కార్యకర్తలతో మరో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలు, జాతీయ, రాష్ట్ర పార్టీ కార్యక్రమాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కమిటీకి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ద్రౌపతి ముర్ము రాష్ట్రపతిగా ఎన్నికైన వెంటనే గిరిజన తాండాలు, గ్రామాల్లో ఆమె చిత్ర పటాలతో ర్యాలీలు నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు రాష్ట్ర బీజేపీ నేతలు. మరోవైపు పదాధికారుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బీజేపీ స్టేట్ చీఫ్ బండిసంజయ్ మండిపడ్డారు. బీజేపీ మీటింగ్ ఉందని పోటీగా టీఆర్ఎస్ ఫ్లెక్సీలు, బ్యానర్లు పెట్టి చిల్లర రాజకీయం చేసిందన్నారు. రాష్ట్రపతి ఎన్నికల అభ్యర్థి ప్రచారానికి వస్తే ఫ్లెక్సీలు పెట్టడం బండిసంజయ్ ఏంటని ప్రశ్నించారు.

# చైనా కంపెనీ వివోపై ఇడి తనిఖీలు

న్యూఢిల్లీ, **జూలై 5 (అక్షర వెలుగు):** చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీ వీవో మనీల్యాండరింగ్ కేసులో ఇవాళ 44 చోట్ల ఈడీ తనిఖీలు నిర్వహించింది. మనీల్యాండరింగ్ చట్టంలోని వివిధ సెక్షన్ కింద సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ, యూపీ, మేఘాలయా, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఈ తనిఖీలు జరిగాయి. వీవోతో పాటు సంబంధిత కంపెనీల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

# మోడీ రాకతో పెరిగిన పొలిటికల్ హీట్

మరోమారు పరస్పర ఆరోపణలతో వేడెక్కుతున్న రాజకీయం

సర్వత్రా ఇప్పుడు రాజకీయంగా ఇదే చర్చ



హైదరాబాద్, **జూలై 5 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో ఇప్పుడు బిజెపి కార్యవర్గ సమావేశాలు, మోడీ పర్యటన, ప్రసంగం,కెసిఆర్ వ్యవహార శైలిపైనే పెద్దగా చర్చ సాగుతోంది. ఇంతగా పరస్పరం శతృవులుగా మారిన పరిణామాలపైనా చర్చించకుంటున్నారు. అదేపనిగా కేంద్రాన్ని, మోడీని తిడుతున్న టిఆర్ఎస్ తీరుపై మండిపడుతున్నారు. మరికొందరు సమర్థిస్తున్నారు. మోడీ తెలంగాణకు ఏం చేశారనే వారు కూడా ఉన్నారు.అయితే మోడీ మాత్రం ఇటీవలి తన పర్యటనలో అందరితో తిట్టించి.. తాను అభివృద్ధి మంత్రం జపించి కేసీఆర్ వ్యూహానికి చిక్కని మోడీ.. తన బలగాన్ని బలిమిని ప్రదర్శించి టీఆరెస్‌ను హడలెత్తించడం లో మోడీ సక్సెస్ అయ్యారని కూడా అంటున్నారు. .ప్రధాని మోడీ హైదరాబాద్ రాకను టీఆరెస్సే అనవసరంగా హైప్ క్రియేట్ చేసిందన్న విమర్శలు కూడా ఉన్నాయి.మోడీ రాక.. ఇటు టీఆరెస్‌లో అటు బీజేపీలో మాత్రం కదిలిక తెచ్చింది. బీజేపీలో కొంచెం జోష్ పెరిగింది. టీఆరెస్‌లో బీజేపీని పెద్దగా చూపి తమను తాము భయపెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. తమకు ప్రధాన శత్రువు బీజేపీయేనని మరీ ఢంకా బజాయించి చెప్పుకున్న కేసీఆర్ జాతీయరాజకీయాల్లో బలపడాలనుకున్నా అందుకు పునాది ఎలా అన్న ఆలోచనలో పడేట్లు చేసింది. మోడీ మాత్రం అభివృద్ధి మంత్రం జపించి.. లోపల కోర్ కమిటీలో తీర్మానాల పేరుతో భవిష్యత్తు కార్యచరణ బోధించినట్లు సమాచారం. ముందు జాగ్రత్త పేరుతో నానా హంగామా చేసింది. అనవసర ఖర్చును పెట్టింది. హోర్డింగులతో హోరెత్తించింది. పేపర్లలో మొదటి పేజీ యాడ్లు కబ్జా చేసేసింది. ప్రశ్నల పేరుతో ఇరుకున పెట్టాలని చూసింది. నిలదీతలతో రెచ్చగొట్టాలని ప్రయత్నించిందని అంటున్నారు. ఆఖరికి బహిరంగ సభలో టీఆరెస్‌ను తిట్టించి. తెలంగాణ ప్రజల మద్దతను టీఆరెస్ కూడగట్టాలని చూసింది. అన్నీ చేసినా.. మోడీ మాత్రం అదరలేదు.. స్పందన లేదు. ప్రశ్నలకు జవాబు లేదు. ఆరోపణల అస్త్రాలూ సంధించలేదు. అందరినీ ఒక్కచోటికి తెచ్చి తన బలగాన్ని బలిమిని ప్రదర్శించి టీఆరెస్‌ను హడలెత్తించడంలో మాత్రం మోడీ సక్సెసయ్యాడని అంటున్నారు. వేదిక మీద నుంచి అందరితో కెసిఆర్‌ను, టిఆర్ఎస్‌ను, కుటుంబపాలనను తిట్టించాడు. కేసీఆర్ వ్యాఖ్యలు.. యశ్వంత్ సిన్హాకు టీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం.. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు ప్రారంభమైన రోజే టీఆర్ఎస్ పోటాపోటీగా ర్యాలీ నిర్వహణ గురించి తెలిసినా.. మోడీ తన ప్రసంగంలో వాటిని ప్రస్తావించలేదు. ఇది ప్రధాని మోడీ వ్యూహాత్మక నిర్ణయమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇకపై జాతీయ రాజకీయాలే తన టార్గెట్ అని పదేపదే చెబుతున్న కేసీఆర్ గురించి మాట్లాడితే.. ఆయన స్థాయిని పెంచినట్లు అవుతుందని మోడీ భావించి ఉండొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో మోడీ నేరుగా కేసీఆర్, టీఆర్ఎస్‌ను టార్గెట్ చేయకుండా పార్టీ అగ్రనేతలతో గులాబీ బాస్ కు చురకలంటించారన్న వాదనలు వినిపిస్తున్నారు. మోడీ స్వయంగా ఒక్క మాట అనకపోయినా.. కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను సీఎం చేయాలనుకుంటున్నాడని, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని, కేంద్ర పథకాల పేర్లు మార్చి జనాన్ని ఏమార్చుతున్నాడన్న పార్టీ అగ్రనేతల వ్యాఖ్యలతో కేసీఆర్ కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు, అవినీతిని ఎండగట్టేలా చేశాడని అంటున్నారు. ఈ క్రమంలో మోడీ స్పీచ్ జాతీయ రాజకీయాలపై కన్నేసిన కేసీఆర్‌కు నిరాశ తప్పదని కూడా అంటున్నారు. కేసీఆర్ ను విమర్శించి దేశవ్యాప్తంగా ఆయన పేరు చర్చకు వచ్చేలా చేయడం ఇష్టం లేకనే మోడీ వ్యూహాత్మకంగా తన ప్రసంగ పాఠాన్ని మార్చుకొని ఉంటారన్న వాదనలు వినిపిస్తున్నాయి. నిజానికి ఒకవేళ విజయ సంకల్ప సభలో ఢీ అంటే ఢీ అన్నట్లుగా మోడీ కేసీఆర్ ను విమర్శించి ఉంటే జాతీయ స్థాయిలో ఈ అంశంపై చర్చ జరిగేది. జాతీయ రాజకీయాల్లో కెసిఆర్ ఇమేజ్ మరింత పెరిగేది. అందుకే టీఆర్ఎస్, కేసీఆర్ పేరు ఎత్తుకుండా మోడీ వారికి ఆ ఛాన్స్ లేకుండా చేశాడని, తిట్టకుండా సైలెంటుగా ఉండి తెలివిగా దెబ్బతీశాడన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డబుల్ ఇంజన్ కావాలని కోరుకుంటన్నారని, ఇక్కడ బీజేపీ హవా పెరిగిందని, నమ్మకం పెంచుకుంటు న్నారని మోడీ తన ప్రసంగంలో చెప్పుకొచ్చాడు. తెలంగాణకు ఏమేమి చేశామో ఏవో లెక్కలు చెప్పి ముగించేశాడు.

# ఎంపి రఘురామ హత్యకు వైసిపి కుట్ర

- వరుస ఘటనలే ఇందుకు నిదర్శనం
- టిడిపి నేత బోండా ఉమ సంచలన వ్యాఖ్యలు



అమరావతి, **జూలై 5 (అక్షర వెలుగు):** సొంత పార్టీ ఎంపీ రఘురామ కృష్ణంరాజును హత్య చేయటానికి ప్లాన్ చేశారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమ సంచలన వ్యాఖ్యలుచేశారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో ఎంపీ రఘురామ కృష్ణంరాజు భీమవరం వచ్చుంటే ఆయనకు అదే చివరి రోజు అయ్యేదని అన్నారు. రఘురామకు బేగంపేటలో రైలు దాడి సమాచారం రాగానే దిగి పోయి ప్రాణాలు కాపాడుకున్నారని, ఇది నిజం కాదని వైసీపీ అంటే.. సీబీఐతో విచారణ చేయిస్తే నిజాలు తెలుస్తాయన్నారు. ప్రధాన మంత్రి మోదీ ఏపీ వస్తున్నప్పుడే ఎంపీని హత్య చేయటానికి ప్లాన్ చేశారంటే.. జగన్ పాలన ఎలా ఉందో అర్థమైందన్నారు. జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే సత్తనపల్లి రైల్వే స్టేషన్ ఫుటేజ్‌ని బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మొన్న సతెనపల్లిలో 100 మంది గుండాలతో.. రఘురామ ప్రయాణం చేస్తున్న బోగిని తగలపెట్టి చంపాలని ప్లాన్ చేశారన్నారు. వైసీపీకి చిత్త శుద్ధి ఉంటే సిబిఐతో విచారణ జరిపించాలని బోండా ఉమ మరోసారి డిమాండ్ చేశారు.

# నాడు-నేడు సమిక్షలే తప్ప సమస్యలు తీరలే

- జగన్ ఆరాటమే తప్ప అధికారుల శ్రద్ధ తక్కువే
- క్షేత్రస్థాయిలో పాఠశాలల తీరు యధాతథం

విజయవాడ, **జూలై 5 (అక్షర వెలుగు):** ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పనులను ప్రారంభించింది. సిఎం జగన్ పదేపదే ఆదేశించిన క్షేత్రస్థాయిలో అధికారులుపెద్దగా ప్రయత్నం చేయలేనది తెలిసింది. వీటి ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే రెండు విడతలుగా ఈ పనులు జరిగాయి. అయితే ఈ పనులు చాలా పాఠశాలల్లో అసంపూర్తిగా జరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో కొంత మేర పనులు జరిగినా, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ వేగంతో పనులు జరగనట్లు తెలుస్తోంది. పాత తరగతి గదిలోనే ఈ ఏడాది కూడా పాఠాలు బోధించే పరిస్థితి చాలా పాఠశాలల్లో కన్పిస్తోంది. పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆచరణలో మాత్రం ఈ వేగం కన్పించడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చాలా వరకు తరగతి గదుల కొరత ఉంది. కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో కేవలం రెండు గదుల్లోనే 5 తరగతులు నిర్వహిస్తున్న పరిస్థితి కూడా ఉంది. దీంతో వరండాల్లో... చెట్ల కింద తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. మామూలు రోజుల్లో ఎలాగోలా నెట్టుకొచ్చినా వర్షాలు కురిసేటపుడు ఆ రెండు గదుల్లోనే అందరినీ కూర్చోబెడుతున్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. దీనికి తోడు గత ఏడాది వైసీపీ ప్రభుత్వం బడుల విలీన ప్రక్రియ చేపట్టడంతో గదుల కొరత మరింత ఎక్కువైందన్న విమర్శలు వినిపించాయి. విలీన పాఠశాలల్లో ప్రభుత్వం కొత్తగా గదులు కట్టించింది లేదు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందీ లేదు. దీంతో ఈ విద్యా సంవత్సరంలో కూడా ఒకే గదిలో రెండు, మూడు తరగతులను నడపక తప్పదేమో. దీని వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తప్పవు.వేసవి సెలవులలో పూర్తి చేస్తామన్న ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ ఇంతవరకు విద్యాశాఖలో కనీస కసరత్తు జరగకపోవడం విద్యా వ్యవస్థలో జరుగుతున్న అస్తవ్యస్త పరిస్థితులకు గందరగోళానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఎన్ని గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయి పరిస్థితులను చూస్తే డొల్లతనం ఇట్టే తెలిసిపోతోంది. కొన్ని పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి. కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోగా... ఉన్నచోట్ల ఉపయోగించే స్థితిలో లేవు. దీంతో పిల్లలు ఆరుబయటకు వెళ్లక తప్పని దుస్థితి. దీంతో బాలికలు ఇబ్బంది పడుతున్నారు. అనేక పాఠశాలల్లో తరగతి గదులు అధ్వానంగా ఉన్నాయి. పైన పెచ్చులూడి ఎప్పుడు ఊడిపడతాయో అన్న భయాన్ని కలిగిస్తున్నాయి. కొన్ని పాఠశాలలకు ప్రహరీలు లేవు. పక్కనే మురుగు కాలువలు ఉన్నాయి. దీంతో పశువులు, పందులు వంటివి పాఠశాలల ఆవరణల్లో తిరుగుతూ విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు ప్రత్యేక గదులు లేవు. దీంతో తరగతి గదుల పక్కన... లేదంటే పాఠశాలలో ఓ మూలన నాలుగు బండల మాటున వంటలు తయారు చేస్తున్నారు. ఆరుబయట వంట శాలలు ఉన్న పాఠశాలల్లో వర్షాకాలం వచ్చిందంటే వంటలు చేయడానికి ఇబ్బంది. దీనివల్ల మధ్యాహ్న భోజనం సమయానికి అందేది కూడా అనుమానమే.




# చలన చిత్రం

## తాప్సీతో కలసి సినిమా ప్లాన్ చేస్తున్న సమంత



స్టార్ హీరోయిన్స్ సమంత , తాప్సీ కలిసి సినిమా చేయబోతున్నారనే విషయంలో ఎట్టకేలకు క్లారిటీ వచ్చేసింది. గత కొన్ని రోజులుగా వీరిద్దరు కలిసి ఓ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై తాప్సీ పన్ను క్లారిటీ ఇచ్చింది. త్వరలో విడుదల కానున్న తన చిత్రం 'శభాష్ మిథు' ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా తాప్సీ మాట్లాడుతూ సమంతతో ప్రాజెక్ట్ గురించి వెల్లడించింది. ఈ చిత్రంలో తాను ఎలాంటి పాత్ర చేయడం లేదని తెలిపిన తాప్సీ, సమంత లీడ్ పాత్రలో నటిస్తుందని క్లారిటీ ఇచ్చింది. 'సామ్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తుంది. ఈ సినిమా చేయడానికి తను మాత్రమే పర్ఫెక్ట్ ఫిట్' అని తాప్సీ చెప్పింది. ఇక ఈ ప్రాజెక్ట్ బాలీవుడ్‌లో సమంతకు మొదటి భారీ చిత్రం కాబోతుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. కాగా, ప్రస్తుతం సమంత నటించిన శాకుంతలం, యశోద సినిమాలు షూటింగ్ పూర్తయి పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్‌ను జరుపుకుంటున్నాయి. ఇక హాలీవుడ్ సినిమా ఒకటి త్వరలో సెట్స్‌పైకి వెళ్ళనుంది. అలాగే, ఈ మధ్య కోలీవుడ్ స్టార్ విజయ్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రూపొందనున్న సినిమాలోనూ సమంతను సంప్రదించినట్టుగా వార్తలు వస్తున్నాయి. అలాగే, హిందీలో మరో వెబ్ సిరీస్ కూడా చేస్తుంది. వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న దీనికి దర్శక ద్వయం రాజ్ డీకే డైరెక్షన్ చేస్తున్నారు.

## తెలుగులో సార్‌తో ధనుష్ ఎంట్రీ


### సొంతంగా డబ్బింగ్ చెప్పుకునే యత్నాలు



హీరో ధనుష్ నటించిన చాలా సినిమాలు తెలుగు లో కూడా డబ్ అయ్యాయి కాని కమర్షియల్ విజయాలను దక్కించుకున్న దాఖలాలు చాలా తక్కువ. అందుకే తెలుగు ప్రేక్షకుల ముందుకు నేరుగా వచ్చే ఉద్దేశ్యంతో తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమాను చేసేందుకు సిద్దం అయ్యాడు. వీరిద్దరి కాంబోలో 'సార్' సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా రోజులు అయ్యింది. షూటింగ్ కూడా ముగింపు దశకు వచ్చేది. కాని ఆమద్య ధనుష్ సార్ షూటింగ్ సమయంలో కరోనా బారిన పడ్డ విషయం తెల్సిందే. దాంతో సార్ కాస్త ఆలస్యం అవుతోంది. తెలుగు మరియు తమిళంలో ఒకేసారి తెరకెక్కుతున్న ఈ సినిమాను హిందీతో పాటు ఇతర సౌత్ భాషల్లో డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. ఒక డైరెక్ట్ తెలుగు సినిమాగా ప్రమోట్ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే తెలుగు వర్షన్ కు స్వయంగా ధనుష్ తో డబ్బింగ్ చెప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ధనుష్ బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్లుగా డబ్బింగ్ చెప్పడం కాస్త కష్టం. అందుకే ఆయన్నే డబ్బింగ్ చెప్పించడం వల్ల సినిమాకు అదనపు ఆకర్షణ అంటూ యూనిట్ సభ్యులు భావిస్తున్నారు. తెలుగు లో మాట్లాడే ధనుష్ కాస్త కష్టపడి సార్ సినిమాకు సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవాలనే నిర్ణయానికి వచ్చాడట. కేవలం నటించి వెళ్లకుండా తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకోవాలనుకోవడం నిజంగా అభినందనీయం. మన తెలుగు హీరోల్లో పలువురు ఇతర భాషల్లో నటిస్తున్నారు. కాని కొద్ది మంది మాత్రమే ఆయా భాషల్లో డబ్బింగ్ చెబుతున్నారు. భాష సమస్య ఉన్నా కూడా కాస్త రిస్క్ చేసి సినిమా కోసం డబ్బింగ్ చెప్పడం వల్ల మంచి ఫలితాలు వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే సార్ కోసం కేవలం నటించడం మాత్రమే కాకుండా అంతకు మించి అన్నట్లుగా డబ్బింగ్ కూడా చెప్పేందుకు సిద్దం అయ్యాడు.

## డబుల్ మీనింగ్ పదాలు రావన్న చైతూ

తాను ఏ విషయాన్ని అయినా సూటిగా చెప్తానని, డబుల్ మీనింగ్‌లో మాట్లాడడం రాదని నాగచైతన్య అన్నారు. చైతూ, రాశీఖన్నా జంటగా తెరకెక్కిన తాజా చిత్రం 'థ్యాంక్యూ'. విక్రమ్ కె.కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మాళవికా నాయర్, అవికా గోర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జులై 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా నాగచైతన్య తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ర్యాపిడ్ క్వశ్చన్స్ అంటూ ఐదు డబుల్ మీనింగ్ పదాలు చెప్పాలని చైతూని కోరాడు యాంకర్. దీనికి చైతూ తనదైన శైలీలో సమాధానం ఇచ్చాడు. తనకు డబుల్ మీనింగ్ పదాలు తెలియవని, ఏ విషయాన్ని అయినా సూటిగా చెప్తానని అన్నారు. అంతేకాదు డబుల్ మీనింగ్ పదాలు ఏంటో నువ్వే చెప్పు అని తిరిగి యాంకర్‌ని ప్రశ్నించారు. దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ సినిమాకి తమన్ సంగీతం అందించారు.



## మహాభారతం ఓ సముద్రం లాంటి

### అది తెరకెక్కించడానికి సమయం పడుతుందన్న జక్కన్న

దర్శక ధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి మహాభారతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ అన్న విషయాన్ని ఏదో సదర్భంలో బయటపెడుతూనే ఉన్నారు. అయితే, తాజాగా రాజమౌళి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తన కెరీర్‌లో డ్రీమ్ ప్రాజక్ట్ అయిన మహాభారతం గురించి చెప్పుకొచ్చారు. 'నిజానికి మహాభారతం అనేది ఒక మహాసముద్రం వంటిది. అందులోకి అడుగుపెట్టేందుకు మరికొంత సమయం పడుతుంది. నాకు పురాణాలు, ఇతిహాసాలపై ఎంతో అపార గౌరవం ఉంది. అయితే, మహాభారతాన్ని తీయడానికి మరో మూడు, నాలుగు సినిమాల తర్వాతే సాధ్యమవుతుంది'..అని క్లారిటీ ఇచ్చారు. దీనిని బట్టి చూస్తే మొత్తంగా రాజమౌళి తన డ్రీమ్ ప్రాజక్ట్ తీయడానికి ఎంత లేదన్నా దాదాపుగా మరో ఐదేళ్లయినా పట్టే అవకాశం ఉన్నట్లు అర్ధమవుతుంది. మరి ఆ తర్వాతైనా ఆయన నుంచి ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం వస్తుదో లేదో..చెప్పడం కాస్త కష్టమే. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పాన్ ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ ఈ ఏడాది మార్చిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై భారీ సక్సెస్ సాధించిందో అందరికీ తెలిసిందే. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో భారీ గుర్తింపుని సంపాదించింది. ఇక త్వరలో సూపర్ స్టార్ మహేష్ హీరోగా తన నెక్స్ట్ మూవీ చేయనున్నారు జక్కన్న. దుర్గ ఆర్ట్స్ పతాకంపై డా. కేఎల్ నారాయణ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన కథా చర్చల్లో దర్శకుడు రాజమౌళి పాల్గొంటున్నారు. ఆయన తండ్రి, ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఆఫ్రికా నేపథ్యంలో కథ సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ఇక మహేశ్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శీనివాస్ దర్శకత్వంలో ఓ సినిమాను చేయబోతున్నారు. ఆ తర్వాత రాజమౌళి దర్శకత్వంలో సినిమా ఉంటుంది.



## ఆకట్టుకుంటున్న విక్రమ్‌గౌడ్ పోస్టర్

కన్నడ యంగ్ హీరో కిరణ్ రాజ్ వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. ఇటీవల 'బడ్డీస్'తో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఇప్పుడు 'విక్రమ్ గౌడ్' అంటూ ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అవుతున్నాడు.కుమారి సాయి ప్రియ సమర్పణలో మహేశ్వర పిక్చర్స్ బ్యానర్‌పై కణిదరపు రాజేష్, పి. ఉషారాణి నిర్మిస్తున్న ఈ చిత్రానికి పాశం నరసింహారావు దర్శకులు. కిరణ్ రాజ్, దీపికా సింగ్ హీరో హీరోయిన్లుగా తెలుగు, కన్నడ భాషలలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. కిరణ్ రాజ్ పుట్టిన రోజు(జూలై 5) సందర్భంగా 'విక్రమ్ గౌడ్' నుంచి ఓ కొత్త పోస్టర్‌ను మేకర్లు విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కిరణ్ రాజ్ పూర్తిగా రగ్డ్ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన టీజర్, పోస్టర్లకు విపరీతమైన స్పందన లభించింది.




## బింబిసార ఓ డ్రీమ్ ప్రాజెక్ట్

### ట్రైలర్ విడుదల సందర్భంగా కళ్యాణ్ రామ్

కళ్యాణ్ రామ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'బింబిసార'కు మల్లిడి వశిష్ట్ దర్శకుడు. కేథరీన్ థ్రెసా, సంయుక్తా మీనన్ హీరోయిన్స్. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై కె.హరికృష్ణ నిర్మిస్తున్న ఈ మూవీ ఆగస్ట్ 5న విడుదలవుతోంది. జూలై 5న కళ్యాణ్‌రామ్ పుట్టినరోజు కావడంతో ఒకరోజు ముందే ట్రైలర్‌ను లాంచ్ చేశారు. కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ చిన్నప్పుడు ఎన్నో చందమామ కథలు చదివాం. సినిమా రూపంలో వెండితెరపై చూశాం. అదే తరహాలో టైమ్ ట్రావెల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న చిత్రమే 'బింబిసార'. ఇదొక ఫ్రాంచైజీ. నాలుగు పార్టులు ప్లాన్ చేశాం. నెక్స్ ఫ్రాంచైజీలో ఎన్టీఆర్ కూడా ఉండే చాన్స్ ఉంది. పార్ట్2 నెక్స్ ఇయర్ ఆగస్ట్ 23న రిలీజ్ అనుకుంటున్నాం. ఫస్ట్ పార్ట్‌ని కచ్చితంగా యాభై రోజుల తర్వాతే ఓటీటీకి ఇస్తాం. ఈ ఇయర్ మా తాతగారి వందో జయంతి కనుక ఈ చిత్రాన్ని ఆయనకి అంకితం ఇస్తున్నాం' అని చెప్పాడు. 'ఈ మూవీలో పార్ట్ అవడం హ్యాపీగా ఉంది. ఐరా అనే పాత్ర పోషించా. ఫస్ట్ టైమ్ పీరియాడికల్ డ్రామాలో నటించాను. చాలా ఎక్సైటింగ్‌గా ఉంది' అంది కేథరీన్ థ్రెసా. 'షూటింగ్ మొదటి రోజున కళ్యాణ్ రామ్ గారి గెటప్, ఆయన కళ్లు చూస్తే నిజమైన కింగ్‌లా కనిపించారు. తెలుగువారు నాపై చూపిస్తున్న అభిమానానికి థ్యాంక్స్' అని చెప్పింది సంయుక్తా మీనన్. దర్శకుడు మాట్లాడుతూ 'బింబిసారుడి చరిత్రకీ దీనికి ఎలాంటి సంబంధం లేదు. కానీ కొన్ని పోలికలు ఉంటాయి. ఈ బింబిసారుడు యుద్ధం చేస్తే ఎలా ఉంటుందో ఆగస్ట్ 5న చూస్తారు' అన్నాడు. నటుడు శ్రీనివాస్ రెడ్డి, ఎడిటర్ తమ్మిరాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## పోయెస్ గార్డెన్‌లో ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసిన నయన్



త్వరలోనే గృహప్రవేశానికి రంగం సిద్దం దర్శకుడు విఘ్నేష్‌శివన్‌ను వివాహం చేసుకుని ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది హీరోయిన్ నయనతార. తాజాగా ఆమె చెన్నై పోయెస్‌గార్డెలో ఏకంగా రెండు ఇళ్లను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. చెన్నైలో పోయెస్ గార్డెన్ అంటే సెలబ్రెటీలకు కేరాఫ్. పోయెస్‌గార్డెన్‌లో రజనీకాంత్, జయచిత్ర ఇళ్లతో పాటు జయలలిత నివాసం వేద నిలయం ఎదురుగా ఆమె నెచ్చెలి శశికళ సైతం ఓ భారీ బంగ్లాను కట్టించారు. లేడీ సూపర్‌స్టార్‌గా పేరుగాంచిన నయనతార కూడా వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టి పోయెస్‌గార్డెన్‌లోనే నివాసం ఉండేందుకు సిద్ధమైంది. నయనతార కొనుగోలు చేసిన ఒక్కో ఇల్లు 8000 చదరపు అడుగుల స్థలంలో ఉంటుందని సమాచారం. వీటిని బాలీవుడ్ స్టార్స్ ఇళ్లకు ఇంటీరియర్ డిజైన్ చేసే ఒక ప్రముఖ సంస్థ రూ.25 కోట్లకు ఒప్పందం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒక్కో ఇంటిలో 1500 చదరపు అడుగుల స్థలంలో స్విమ్మింగ్‌పూల్, నయనతార, విఘ్నేష్‌శివన్ కోసం ప్రత్యేకంగా లిఫ్ట్, ఇతర పనివాళ్లకు మరో లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com